క్లుప్తంగా

అందరికీ ఒకటే అవకాశాలు..

● న్యాయమూర్తి విజయరామేశ్వరి



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న న్యాయమూర్తి విజయరామేశ్వరి

చీపురుపల్లి: దేవుడు ఇచ్చిన జీవితాన్ని ప్రతిఒక్కరూ సార్థకత చేసుకోవాలని.. అప్పుడే జీవితానికి అర్థం ఏర్పడుతుందని స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి ఎం.విజయరామేశ్వరి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆడ, మగ, ఇతరులకే అవకాశాలు ఒకేలా ఉంటాయన్నారు. అనుకున్న లక్ష్యాలను చేరుకోవడానికి కష్టపడాలని సూచించారు. ఎంత కష్టం వచ్చినా చదువు మధ్యలో ఆపకూడదన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం కె.చంద్రశేఖర్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎం. లింగాలవలసలో చోరీ

దత్తిరాజేరు: మండలంలోని ఎం. లింగాలవలసకు చెందిన ఎన్. కోదండపాణి ఇంటిలోకి గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి మూడు తులాల బంగారం చోరీ చేశారు. పెదమానాపురం ఎస్సై శిరీష్ తెలియజేసిన వివరాలు ఇలా ఉన్నాయి. ఈ నెల ఐదో తేదీన కోదండపాణి కుటుంబ సభ్యులు మెంటాడ మండలం మీసాలపేట వెళ్లారు. తిరిగి గురువారం ఉదయం ఇంటికి వచ్చి చూసేసరికి బీరువా తాళాలు విరగ్గొట్టి ఉన్నాయి. దీంతో బాధితులు పోలీసులను ఆశ్రయించగా.. క్లూస్‌టీమ్ సభ్యులు వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

జామి: మండల కేంద్రం జామిలో శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్‌సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్‌శాఖ ఏఈ బి.దేముడుబాబు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. 11 కేవీ విద్యుత్ ఫీడర్ మెయింటెనెన్స్ పనుల నిమిత్తం సరఫరా నిలిపివేస్తున్నామని పేర్కొన్నారు. ఈనెల 16 నుంచి జామి యల్లారమ్మ జాతర నిర్వహించనున్న నేపథ్యంలో విద్యుత్‌సరఫరాకు ఎలాంటి అవంతరాలు లేకుండా ముందస్తు చర్యల్లో ఫీడర్ మెయింటెనెన్స్ పనులు చేపడుతున్నట్లు స్పష్టం చేశారు.

అయిదుగురు జూదరులు అరెస్టు

గజపతినగరం: మండలంలోని రామన్నపేట గ్రామ సమీపంలో గురువారం పేకాట ఆడుతున్న అయిదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామని స్థానిక ఎస్ఐ యు.మహేష్ తెలిపారు. అయిదుగురు వ్యక్తుల నుంచి రూ.94,500 స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేశామని ఎస్ఐ పేర్కొన్నారు.

పేదల సొంతింటి కల సాకారం

● ఇళ్ల రిజిస్ట్రేషన్ పత్రాల పంపిణీలో ఎమ్మెల్యే కడుబండి



లక్కవరపుకోట: ఎల్.కోటలో మహిళకు ఇంటి రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

లక్కవరపుకోట: పేదల సొంతింటి కలను ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సాకారం చేశారని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. 'నవరత్నాలు–పేదలందరికీ ఇళ్లు' పథకంలో భాగంగా మండలంలోని జగనన్న కాలనీల్లో ఇళ్ల పట్టాలు పొందిన 358 మంది లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ పత్రాలను స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద గురువారం అందజేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ లకతీతంగా అర్హులందరికీ ఇళ్ల స్థలాలు, ఇళ్లు, పథకాలు మంజూరు చేసిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. ఎన్నికలు సమీపిస్తుండడంతో టీడీపీ నాయకులు గ్రామాల్లోకి వచ్చి మాయమాటలు చెబుతూ, బూటకపు హామీలు ఇస్తారని, వారిని నమ్మవద్దని సూచించారు. సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యత ఇస్తున్న సీఎం జగన్‌ను ఆశీర్వదించాలని కోరారు. ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు, జెడ్పీటీసీ తూర్పాటి వరలక్ష్మి, వైస్ ఎంపీ పీలు ఎం.శ్రీను రాజు, ఆవాల శ్యామల, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు గుమ్మడి సత్యనారాయణ, పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షుడు తూర్పాటి అప్పలరాజు, ఎంపీడీఓ కె.రూపేష్, డిప్యూటీ తహసీల్దార్ వి.రాజేష్, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పేదల పెన్నిధి...సీఎం జగన్

జామి: పేదల పెన్నిధి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని జెడ్పీటీసీ గొర్లె సరయు అన్నారు. మండలంలోని జగనన్న కాలనీల్లో ఇళ్ల పట్టాలు పొందిన 414 మంది లబ్ధిదారులకు స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో గురువారం రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదలు ఆర్థికాభివృద్ధి సాధించాలని, ప్రతి ఒక్కరికీ సొంతిల్లు ఉండాలన్నదే సీఎం జగన్ తపన అన్నారు. అందుకే పేదలకు ఇంటి స్థలంతో పాటు గృహాలు మంజూరు చేసి, ఉచితంగా రిజిస్ట్రేషన్ చేయించారని చెప్పారు. ప్రతిపక్ష పార్టీలు పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా అనేక అడ్డంకులు సృష్టించాయని గుర్తు చేశారు.తహసీల్దా ర్ రాంబాయి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గొర్లె రవికుమార్, డీసీసీబీ డైరెక్టర్ పాండ్రంకి సంజీవి, రాష్ట్ర గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ చలుమూరి సత్యారావు, వైస్ ఎంపీపీలు ఎన్నింటి విజయ లక్ష్మి, గేదెల వెంకటరావు, ఎంపీడీఓ తిరుమలరావు, పలుగ్రామాల సర్పంచ్‌లు,ఎంపీటీసీలు పాల్గొన్నారు.



జామి: జామిలో లబ్ధిదారులకు ఇళ్ల రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేస్తున్న జెడ్పీటీసీ గొర్లె సరయు



గంట్యాడ: మహిళలకు ఇళ్ల పట్టాలు అందజేస్తున్న ఎంపీపీ హైమావతి

జీవన ప్రమాణాలు మెరుగుపరచడమే లక్ష్యం

బొండపల్లి: పేదల జీవన ప్రమాణాలు మెరుగుపరచడమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనేక పథకాలు అమలు చేశారని ఎంపీపీ చల్లా చలంనాయుడు అన్నారు. మండలంలోని చామలవలస గ్రామంలో జగనన్న లేఅవుట్‌లో ఇదివరకు ఇళ్లపట్టాలు అందుకున్న వారికి రిజిస్ట్రేషన్ పత్రాలను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ గూడు లేని పేదవారు సీఎం జగన్ పాలనలో సొంతింటి వారయ్యారని అన్నారు. ఎంపీడీఓ ఎస్.హరిహరరావు, గ్రామ సర్పంచ్ తాడ్డి రమణమ్మ,వైఎస్సార్‌సీపీ నాయకులు తాడ్డి ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.



బొండపల్లి: చామలవలసలో లబ్ధిదారులకు ఇళ్ల రిజిస్ట్రేషన్ పత్రాలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ చలంనాయుడు

ఆ ఘనత సీఎం జగన్‌దే..

గంట్యాడ: పేదోడి సొంతంటి కలను నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎంపీపీ పీరుబండి హైమావతి అన్నారు. మండ లంలోని వివిధ గ్రామాలకు చెందిన 147 మంది మహిళలకు కొత్తగా మంజూరైన ఇళ్ల పట్టాలను గురువారం పంపిణీ చేశారు. ఎంపీపీ మాట్లాడుతూ ఇళ్లు, సంక్షేమ పథకాలు అందించడంలో పార్టీలు, కులాలు చూడలేదని తెలిపారు. జెడ్పీటీసీ వర్రి నరసింహమూర్తి, వైఎస్సార్‌సీపీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు పీరుబండి జైహింద్‌కుమార్, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు నారాయణమూర్తి రాజు, తహసీల్దార్ పి.నీలకంటేశ్వరరెడ్డి, ఎంపీడీఓ వై.భవాని తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో అవినీతి రహిత పాలన

● ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య



కుమరాంలో సచివాలయ భవన శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య



అన్నంరాజుపేటలో హెల్త్ వెల్‌నెస్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న బొత్స అప్పలనరసయ్య

జామి: రాష్ట్రంలో అవినీతి రహిత పాలన అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అన్నారు. మండలంలోని కుమరాం గ్రామంలో సచివాలయ భవనం..ఎంకే వలసలో రైతుభరోసా కేంద్రం, సచివాలయ భవనం..అన్నంరాజుపేటలో హెల్త్ వెల్‌నెస్ సెంటర్.. వెన్నెలో సచివాలయ, ఆర్‌బీకే భవనాలు.. విజినిగిరిలో రైతుభరోసా కేంద్రం, హెల్త్ వెల్‌నెస్ కేంద్రం భవనాలను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత ప్రభుత్వాలు ఇటువంటి సంక్షేమ పాలన అందించిన దాఖలాలు లేవన్నారు. సచివాలయ, వలంటీర్ వ్యవస్థల ద్వారా గాంధీ కలలుగన్న గ్రామస్వరాజ్యాన్ని తీసుకువచ్చామని చెప్పారు. సచివాలయాలు వలంటీర్ వ్యవస్థల ద్వారా రూపాయి అవినీతి లేకుండా పథకాలు అందుతున్నాయని తెలిపారు. ఏ పని కావాలన్నా గ్రామంలోనే జరిగేలా సచివాలయాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలకు ముఖ్యమంత్రి జగనన్న అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని తెలిపారు. సంక్షేమం కొనసాగాలంటే రానున్న ఎన్నికల్లో జగన్ మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు గొర్లె సరయు, ఎంపీపీ సబ్బవరపు అరుణ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గొర్లె రవి కుమార్, డీసీసీబీ డైరెక్టర్ పాండ్రంకి సంజీవి, రాష్ట్ర గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ చలుమూరి సత్యారావు, వైస్ ఎంపీపీలు ఎన్నింటి విజయలక్ష్మి, గేదెల వెంకటరావు, కుమరాం, ఏఆర్ పేట, ఎం.కె. వలస, లొట్లపల్లి, విజినిగిరి, వెన్నె గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, ఎంపీడీఓ తిరుమలరావు, తహసీల్దార్ రాంబాయి, పలువురు నేతలు, అధికారులు పాల్గొన్నారు.

జగనన్న వెంటే మేము..



ఎమ్మెల్యే కడుబండిని కలిసి సంఘీభావం తెలుపుతున్న భర్తాపురం వైస్ సర్పంచ్ రాము, గ్రామస్తులు

శృంగవరపుకోట: తామంతా జగన్ అన్న వెంటనే ఉన్నామని, వైఎస్సార్‌సీపీ కోసమే పనిచేస్తామని, పార్టీ మారేది లేదని కిల్తంపాలెం పంచాయతీ భర్తాపురం గ్రామ వైస్ సర్పంచ్ కె.రాముతో పాటు గ్రామానికి చెందిన పలువురు యువకులు అన్నారు. వైస్ సర్పంచ్ రాము, యువకులు ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావును ఎస్.కోటలో గురువారం మధ్యాహ్నం కలిశారు. ఈసందర్భం గా వైస్ సర్పంచ్, యువకులు మీడియాతో మాట్లాడుతూ తాము ఎమ్మెల్సీ ఇందుకూరి రఘు రాజు వెంట ఉన్నామని, టీడీపీలో చేరబోతున్నామని వదంతులు వినిపిస్తున్న తరుణంలో వాస్తవా లు చెప్పేందుకు మీడియా ముందుకు వచ్చామన్నారు. అర్హత ఉన్న ప్రతి పేదోడికి ఇంటికి వచ్చి సంక్షేమ పథకాలు అందిస్తున్నారని, ఈతరహా ప్రభుత్వాన్ని వదిలేసి, నిత్యం అందరికీ అందుబా టులో ఉన్న ఎమ్మెల్యే శ్రీనివాసరావును కాదని తాము మరో పార్టీలోకి మారే అవకాశం లేదన్నారు. ఎమ్మెల్యే శ్రీనివాసరావు నాయకత్వంలో పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నామంటూ చెప్పారు. భర్తాపురం గ్రామస్తులు టి.గోవి, బి.స్వామినాయుడు, బి.శ్రీను, పి.గణేష్, పి.రాకేష్, కె.సూరిబాబు, కె.ప్రసా ద్, ఏ.రమణ, ఈ.నాగేష్, కె.సత్యనారాయణ, కె.అరుణ, గణేష్ తదితరులతో పాటు వైఎస్సార్‌సీపీ ఎస్.కోట మండల అధ్యక్షుడు మోపాడ కుమార్, నాయకులు వి.రాంబాబు, కె.వెంకటరావు, జగదీష్ పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరికలు



ఎమ్మెల్యే శ్రీనివాసరావు సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన భవానీనగర్ వాసులు

శృంగవరపుకోట: సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ప్రభుత్వం పనితీరుకు ఆకర్షితులమై, ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావుపై ఉన్న నమ్మకంతో వైఎస్సార్ సీపీ లో చేరుతున్నామని మూలబొడ్డవర పంచాయతీ భవానీనగర్ గ్రామ వాసులు చెప్పారు. ఎస్.కోటలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో భవానీనగర్ గ్రామానికి చెందిన తటస్థులు 11 మంది ఎమ్మెల్యే శ్రీనివాసరావు సమక్షంలో గురువారం వైఎస్సార్‌సీపీలో చేరారు. కాంగ్రెసుల ఈశ్వర రావు, నర్సింగరావు, శ్రీనివాసరావు, రామునాయుడు, శివ, సురేష్‌కుమార్ కె.మధన్, కె.రమేష్, దుర్గినాయుడు, వాసుదేవరసాయి, బంక సతీష్‌కు ఎమ్మెల్యే శ్రీనివాసరావు పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలని వారిని ఎమ్మెల్యే కోరారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మోపాడ కుమార్, వి.రాంబాబు, కె.వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

ఆశలు చిగురించాయా?

● తనకే చీపురుపల్లి టికెట్ అంటున్న కిమిడి నాగార్జున
● అధిష్టానం తననే పని చేసుకోమందని వ్యాఖ్య

చీపురుపల్లి: నియోజకవర్గ టీడీపీలో గందరగోళం కొనసాగుతోంది. ఇక్కడ ఎమ్మెల్యే అభ్యర్థిపై ఆ పార్టీ అధిష్టానం కలిగించిన అయోమయం కొనసాగుతోంది. 2019లో ఎమ్మెల్యేగా పోటీ చేసినప్పటి నుంచి నియోజకవర్గంలో ఇన్‌చార్జిగా, పార్టీ జిల్లా అధ్యక్షుడిగా పార్టీ కార్యక్రమాలు కొనసాగించిన కిమిడి నాగార్జునకు ఎన్నికలు సమీపించిన సమయంలో పోటీకి పనికిరాడని పార్టీ అధిష్టానం ఎల్లో మీడియా ద్వారా లీకులు ఇచ్చింది. దీంతో అవమానానికి గురైన కిమిడి నాగార్జున అజ్ఞాతంలోకి వెళ్లిపోవడంతో రెండు వారాలుగా నియోజకవర్గంలో పార్టీ క్యాడర్ నిస్తేజంగా మారింది. ఇంతలో ఈ నియోజకవర్గం నుంచి టీడీపీ తరపున పోటీ చేస్తారని మాజీ మంత్రి గంటాశ్రీనివాస రావుతో పాటు విజయనగరం మాజీ ఎమ్మెల్యే మీసాల గీత పేరు కూడా వినిపించింది. ఈ నేపథ్యంలో తనదే చీపురుపల్లి టీడీపీ టికెట్ అంటూ కిమిడి నాగార్జున గురువారం మీడియా ముందు వెల్లడించడంతో ఆయన ఆశలు చిగురించాయా? అని చర్చ జరుగుతోంది. అసలు మంత్రి బొత్స సత్యనారాయణపై పోటీ చేసేందుకు టీడీపీలో అభ్యర్థి కరువయ్యాడనే చర్చ కూడా జోరుగా సాగుతోంది.

ప్రజాసంక్షేమమే పరమావధి

● అవినీతి రహిత సంక్షేమ పాలన అందించాం
● మేలు చేశామనిపిస్తే ఆశీర్వదించండి
● ప్రభుత్వ భవనాల ప్రారంభోత్సవంలో మంత్రి బొత్స, ఎంపీ బెల్లాన



దువ్వాంలో సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి బొత్స సత్యనారాయణ, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్

చీపురుపల్లిరూరల్(గరివిడి): ప్రజాసంక్షేమమే పరమావధిగా సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అనేక పథకాలు అమలు చేశారని, అవినీతి రహిత సంక్షేమ పాలన అందించామని రాష్ట్ర విద్యాశాఖమంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. గరివిడి మండలంలోని దువ్వాంలో రూ.40 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనాన్ని, దేవాడలో సుమారు కోటి రూపాయలతో నిర్మించిన సచివాలయం, రైతుభరోసా, హెల్త్ వెల్‌నెస్ కేంద్రాల భవనాలను ఎంపీ బెల్లాన చంద్రశేఖర్‌తో కలిసి గురు వారం ఆయన ప్రారంభించారు. దేవాడలో నిర్వహించిన సభలో మంత్రి బొత్స మాట్లాడుతూ నిష్పక్షపాత, పారదర్శకపాలన అందించడమే లక్ష్యంగా సచివాలయ వ్యవస్థతో పాటు వలంటీర్ వ్యవ స్థను సీఎం జగన్ నెలకొల్పారన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు ప్రభుత్వ సేవలన్నీ గ్రామాల్లోనే అందుతున్నాయని, సిఫార్సులు, పైరవీలు, లంచాలతో పని లేకుండా అర్హులకు పథకాలు అందు తున్నాయని, వలంటీర్లు ఒకటో తేదీన ఉదయాన్నే ఇంటికి వచ్చి పింఛన్ అందిస్తున్నారని చెప్పారు. దేవాడ పంచాయతీలోని దేవాడ, దుమ్మెద, నడిపేనపేట గ్రామాల ప్రజలకు ఈఅయిదేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో వివిధ పథకాల రూపంలో రూ.21 కోట్లు అందించామని తెలిపారు. పాఠశాలను అభివృద్ధి చేశామని, జగన న్న విద్యాకానుక పేరుతో పిల్లలకు స్కూల్ బ్యాగులు, పాఠ్య, నోట్ పుస్తకాలు, యూనిఫాం, బూట్లు, ఎనిమిదో తరగతి విద్యార్థులకు బైజూస్ కంటెంట్ ట్యాబ్‌లు అందించామని చెప్పారు. పేదపిల్లల ఉన్నత భవిష్యత్ కోసం ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియంను ప్రవేశపెట్టిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. విద్యపై ప్రభుత్వం 73వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసిందని చెప్పారు. సంక్షేమంతో పాటు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశామని, అందుకే ధైర్యంగా మీ ముందుకు వచ్చి ఓటు అడుగుతున్నామన్నారు. ఈ ప్రభుత్వంలో మీకు మేలు జరి గిందనిపిస్తే మరోసారి ఆదరించి మీ దీవెనెలు అందించాలని ప్రజలను కోరారు. ఎన్నికల సమయం కావడంతో ఓట్లు అడిగేందుకు గ్రామాల్లోకి టీడీపీ నాయకులు వస్తారని, టీడీపీ ప్రభుత్వంలో ఏమి అభివృద్ధి చేశారో చెప్పాలని వారిని నిలదీయాలని ప్రజలకు సూచించారు.

సంక్షేమం, అభివృద్ధికి సమప్రాధాన్యం

ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ సీఎం జగన్ సంక్షేమం, అభివృద్ధికి సమప్రాధాన్యం ఇచ్చారని అన్నారు. సచివాలయ వ్యవస్థను నెలకొల్పి గ్రామస్వరాజ్యాన్ని తీసుకువచ్చారని చెప్పారు. చీపురుపల్లి నియోజకవర్గం లో మంత్రి బొత్స చొరవతోనే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని అన్నారు. దువ్వాం సర్పంచ్ తోట స్వాతి, ఎంపీటీసీ నేతేటి కృష్ణవేణి, దేవాడ సర్పంచ్ కరణం రమణమ్మ, ఎంపీపీ మీసాల విజయలక్ష్మి, జెడ్పీటీసీ వాకాడ శ్రీనివాసరావు, ధీర ఫౌండేషన్ అధినేత బొత్స సందీప్‌బాబు, ఏఎంసీ మాజీ చైర్మన్ మీసాల విశ్వేశ్వరరావు, నాయకులు కరణం అప్పలనాయుడు, తోట శ్రీను,జమ్ము సత్యనారాయణ,తోట రవి తదితరులు పాల్గొన్నారు.

సమయాన్ని వృథా చేయవద్దు



పదోతరగతి విద్యార్థులతో ఉపాధ్యాయులు

చీపురుపల్లిరూరల్(గరివిడి): పదోతరగతి పబ్లిక్ పరీక్షలకు సమయం దగ్గరపడిందని, సమయం వృథాచేయకుండా ప్రణాళికతో చదువుకోవాలని తాటిగూడ పీపీఎస్ అధ్యక్షుడు ఎడ్ల అప్పారావు విద్యార్థులకు సూచించారు. తాటిగూడ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల ఫేర్‌వెల్ వేడుకలను గురువారం నిర్వహించారు. సూచనలు చేశారు. అతిథిగా హాజరైన అప్పారావు మాట్లాడుతూ పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన ఈ పాఠశాల విద్యార్థులకు ప్రథమ బహుమతిగా నగదు బహుమతులు అందిస్తానని ప్రకటించారు. విద్యార్థులు ఆట,పాటలతో సందడి చేశారు. పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ వల్లూరు గౌరినాయుడు, వైస్ చైర్మన్ అంపోలు రమణ, హెచ్ఎం పి.మధుసూదన్ పాల్గొన్నారు.

లింగ వివక్షను వ్యతిరేకిద్దాం



బొండపల్లి: లింగవివక్షతను వ్యతిరేకించి, సమసమాజం స్థాపనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యురాలు ఎం.సౌమ్య పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మహిళాదినోత్సవాన్ని పురస్కరించుకుని ఐద్వా, సీఐటీయూ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గురువారం ర్యాలీ నిర్వహించారు.

చికెన్	బ్రాయిలర్	లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
		₹130	₹230	₹240

మహిళా ఓటర్లు చైతన్యవంతులు కావాలి

● ఆర్డీఓ శాంతి




ర్యాలీ నిర్వహిస్తున్న ఆర్డీఓ శాంతి, మహిళా ఉద్యోగులు

చీపురుపల్లి: మహిళా ఓటర్లు చైతన్యవంతులుగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆర్డీఓ బి.శాంతి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని చీపురుపల్లి పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం నుంచి లావేరు రోడ్డు, మెయిన్ రోడ్డులో మహిళా ఉద్యోగులు, అంగన్‌వాడీలతో కలిసి గురువారం ర్యాలీ నిర్వహించారు. ఓటుహక్కు సద్వినియోగం చేసుకోవాలంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. మహిళలు చైతన్యవంతంగా ఉన్నప్పుడు నవసమాజ నిర్మాణం సాధ్యపడుతుందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎన్.ప్రసాదరావు, డిప్యూటీ తహసీల్దార్ సంతోష్, ఎన్నికల డీటీ బి.సురేష్, తదితరులు పాల్గొన్నారు.

మహిళా దినోత్సవం

చీపురుపల్లి: మండలంలోని రామలింగాపురం ప్రాథమికోన్నత పాఠశాలలో హెచ్ఎం గొర్లె పద్మ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం గురువారం నిర్వహించారు. అతిథిగా హాజరైన ఎంపీపీ ఇప్పిలి వెంకటరసమ్మ మాట్లాడుతూ నేడు అన్నిరంగాల్లో పురుషులతో సమానంగా మహిళలు రాణిస్తున్నారని అన్నారు.అనంతరం ఉత్తమ తల్లులకు బహుమతులు అందజేశారు.గ్రామ సర్పంచ్ ఇప్పిలి నారాయణమ్మ దంపతులను సత్కరించారు. ఉపాధ్యాయినులు ఎస్.విజయలక్ష్మి, బి.బ్యూలా, జి.ఉమ, విశ్రాంత ఉపాధ్యాయులు గొర్లె రమణ తదితరులు పాల్గొన్నారు.

అన్నిరంగాల్లో రాణించాలి



ర్యాలీ నిర్వహిస్తున్న ఎంపీపీ జ్ఞానదీపిక, ఐసీడీఎస్ సిబ్బంది, అధికారులు

గజపతినగరం రూరల్: మహిళలు అన్నిరంగాల్లో రాణించి శక్తివంతంగా మారాలని ఎంపీపీ బెల్లాన జ్ఞానదీపిక పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మహిళాదినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలో ఐసీడీఎస్ సిబ్బంది ఆధ్వర్యంలో గురువారం ర్యాలీ నిర్వహించారు. ఎంపీడీఓ ప్రసాద్, తహసీల్దార్ రమేష్, ఏపీఎం రామారావు, ఏపీఓ సత్యనారాయణ, సీడీపీఓ నాగమణి పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

చీపురుపల్లి: స్థానిక మేజర్ పంచాయతీ పరిధిలోని హడ్కోకాలనీలో ఎంపీ ల్యాడ్స్ నిధులతో చేపడుతున్న పలు అభివృద్ధి పనులను ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ గురువారం పరిశీలించారు. కమ్యూనిటీ హాల్, సీసీ రోడ్ల పనులను, హడ్కోకాలనీలో వీర బ్రహ్మేంద్రస్వామి ఆలయం వద్ద కల్యాణ మండపం నిర్మాణ పనులను పరిశీలించారు. కాలనీలు, వీధుల్లో, మౌలిక వసతుల కల్పన కోసం ఎంపీ ల్యాడ్స్ నిధులు విడుదల చేసినట్లు చెప్పారు. ఆయన వెంట ఎంపీటీసీ గిరడ రాందాసు, సూరు దుర్గారావు, ఇప్పిలి తిరుమల, కరణం ఆది, పోలీస్ తదితరులు ఉన్నారు.


పనుల పరిశీలించి స్థానికులతో మాట్లాడుతున్న ఎంపీ బెల్లాన చంద్రశేఖర్

బిందు, తుంపర సేద్యంతో నీటి ఆదా..

- ఏపీఎంఐపీ పీడీ లక్ష్మీనారాయణ

వేపాడ: బిందు, తుంపర సేద్యంతో నీటిని ఆదా చేయడంతో పాటు ఎక్కువ విస్తీర్ణంలో పంటలు సాగు చేసుకోవచ్చునని ఏపీ ఎంఐపీ ప్రాజెక్ట్ డైరెక్టర్ పీఎస్వీ లక్ష్మీనారాయణ అన్నారు. మండల కేంద్రానికి చెందిన రైతు ఝాన్సీలక్ష్మికి.. దబ్బిరాజుపేటకు చెందిన ఏడువాక శ్రీనివాసరావులకు మంజూరైన బిందు, తుంపర సేద్యం యూనిట్లను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, నీటి వసతి ఉన్న రైతులు దరఖాస్తు చేసుకుంటే యూనిట్లు మంజూరు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఆర్బీకే వీఏఓ పవన్, సిబ్బంది పాల్గొన్నారు.


దబ్బిరాజుపేటలో బిందు,తుంపర సేద్యం యూనిట్‌ను పరిశీలిస్తున్న పీడీ లక్ష్మీనారాయణ